సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు

స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారత ప్రధాని నరేంద్ర మోడీ ని, అలాగే కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి చేరుకున్న ప్టముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి నెల్లూరు పార్లమెంటుసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. సోమవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో వారికి ఆహ్వానం పలికారు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గూగుల్ అనుబంధ సంస్థ రైడన్ ద్వారా విశాఖలో రూ. 84 వేల కోట్లతో ఏర్పాటు కానున్న డేటా సెంటర్ పై ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

మంగళవారం 14 అక్టోబరు, 2025 4 పేజీలు

చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం:ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 125 ఫిర్యాదులు స్వీకరణ ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదు ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశాలుప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించిన యస్పి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో యస్పి స్వయంగా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇందుకూరుపేట పరిధికి చెందినటువంటి వ్యక్తిని, టెలిగ్రామ్ నందు బిట్ కాయిన్ ట్రేడింగ్ కొరకు ఒక వ్యక్తి సంప్రదించి, అధిక సొమ్ము సంపాదించవచ్చని ఆశ చూపించి, ఒక వ్యక్తి ఫోన్ ద్వారా సంభాషించి, ఆరు లక్షలు పెట్టుబడి పెట్టించి, ఎటువంటి నగదు తిరిగి ఇవ్వకుండా, అడిగితే సరిగా స్పందించకుండా ఉండడంతో, మోసపోయానని, విచారించి న్యాయం చేయాలని కోరారు. రాపూరు కి చెందినటువంటి వ్యక్తిని, పుత్తూరు పరిధిలోని తడుకు గ్రామానికి చెందిన హేమంత్ అనే వ్యక్తి సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి .4,50,000/- నగదు తీసుకుని సాఫ్ట్వేర్ జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారని, విచారించి న్యాయంచేయాలని కోరారు.నెల్లూరు టౌన్ కి చెందిన మహిళ, తన 25 సంవత్సరాల కుమార్తె ఆగస్టు నెల నుండి కనిపించడం లేదని, దర్గామిట్ట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు, ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు. ఆత్మకూరుకి చెందిన 73సంవత్సరాల వృద్ధుడు, తన చిన్న కుమారుడు తన జీవనోపాధి గురించిపట్టించుకోవడంలేదని, తన ఉన్నటువంటి ఇంటి నుండి వెళ్లిపోవాలని బెదిరించి, ఇంటికి తాళం వేసి కారుని ఇంటికి అడ్డంగా పెట్టాడని, ప్రస్తుతం తన ఏ పని చేసుకోలేని పరిస్థితిలో ఉన్నామని, జీవనోపాధి కష్టంగా ఉందని, అదేవిధంగా చేజర్ల పరిధికి చెందినటువంటి 85 సంవత్సరాల వృద్ధుడు, తనకు పిల్లలు లేకపోతే తన చెల్లెలు కుమారుడు కాకర్ల పెంచలయ్య ని పెంచి పెద్ద చేసి పెళ్లి చేసినట్లు, ప్రస్తుతం తన ఉంటున్న ఇల్లు, ఆస్తి కోసం ఇబ్బందులు గురి చేస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ముత్తుకూరుకిచెందినటువంటి వ్యక్తి, తాను దివ్యాంగుడునని, 30 సంవత్సరాల నుండి బతుకుదెరువు కోసం ముత్తుకూరు పరిధిలో నివసిస్తున్నట్లు, తనకు ఉన్న 30 అంకణాల స్థలంను అదే గ్రామానికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తి ఆక్రమించుకొని, తనని, తన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నట్లు, విచారించి న్యాయం చేయాలని కోరారుకందుకూరుకి చెందిన మహిళను, తన భర్త, అత్తమామలు, ఆడపడుచులు అధిక కట్నం కోసం వేధిస్తున్నారని, తన భర్త మద్యం తాగి వచ్చి కొడుతున్నాడని, తనను ఇంట్లో బంధించి తాళం వేసి వేధిస్తున్నారని అదేవిధంగా సంగంకి చెందినటువంటి మహిళను, తన భర్త, అత్తమామలు వేధిస్తున్నట్లు, తన బంధువుల వద్ద నుండి డబ్బు, నగలు అప్పుగా తీసుకుని తిరిగి ఇవ్వలేదని, ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విచారించి, కౌన్సిలింగ్ నిర్వహించి తన కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.దగదర్తి కి చెందిన మహిళను, తన భర్త కొట్టి గాయపరిచి చిత్రహింసలు గురి చేసినట్లు, దగదర్తి స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు, ప్రస్తుతం తన భర్త, తన మరిదితో కలిసి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు, తన కొడుకుని బలవంతంగా తీసుకుపోవాలని తన అత్త ప్రయత్నిస్తున్నట్లు, కావున విచారించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని తనకు రక్షణ కల్పించాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా యస్పి. డా. అజిత వేజెండ్ల హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమంలో, రూరల్ డీస్పీ గట్టమనేని శ్రీనివాసరావు ,ఎస్ బీ డీస్పీ శ్రీనివాసరావు,లీగల్ అడ్వైజర్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి , పీసీఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, ఎస్ బి -2 సీఐ శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ కుమార్, డిపివో శ్రీధర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్టగడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేక పోతున్నారో అర్జీదారులకు వివరించా లన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

టిడ్కో ఇళ్ళ కోసం అర్హులు దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించిన టిడ్కో గృహాలను అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గృహాలు అవసరమైన వారు స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో టిడ్కో గృహాల అంశంపై కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 17,520 గృహ నిర్మాణాలను పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు.టిడ్కో గృహాలలో 300 చ.అ వైశాల్యం గల 16,144 గృహాలను అర్హులైన వారికి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. 365 చ.అ వైశాల్యం గల విభాగంలో 352 గృహాలు, 430 చ.అ వైశాల్యంతో 1024 గృహాలను నిర్మించామని తెలిపారు. ఉచితంగా అందించే టిడ్కో గృహాలలో 13,559 గృహాలు ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకుని వాటిలో 11 వేల గృహాలలో లబ్ధిదారులు నివాసం ఉంటూ వారి స్వాధీనంలో ఉన్నాయని తెలిపారు.ఇల్లు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు గృహాలలో చేరని లబ్ధిదారుల రిజిస్ట్రేషన్లు రద్దు చేసి అర్హులైన నూతన లబ్ధిదారులకు ఆయా గృహాలను కేటాయిస్తామని కమిషనర్ తెలిపారు. 365 చ.అ వైశాల్యం గల గృహాల విభాగంలో 67 గృహాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి లబ్ధిదారులకు అందజేశామని, 430 చ.అ వైశాల్యం గల గృహాల విభాగంలో 294 గృహాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందించామని తెలిపారు. అయితే 365 చ.అ విభాగంలో కేవలం రెండు కుటుంబాలు, 430 చ.అ విభాగంలో 67 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నారని, గృహాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ, ఆ గృహాలలో నివాసం ఉండని వారి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి కొత్త లబ్ధిదారులకు వాటిని స్వాధీనం చేస్తామని కమిషనర్ తెలిపారు. ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోని గృహాలకు సంబంధించిన లబ్ధిదారులు నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని హౌసింగ్ సెక్షన్ ను సంప్రదించి 32 ఏ ఫామ్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనాలని కమిషనర్ తెలియజేశారు.

టిట్కో ఇళ్ళవద్ద తోలుతున్న

వేస్టు బయోమెట్రిక్ ప్లాస్టిక్ పౌడర్‌ను ఆపాలి

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం టిడ్కో గృహాల లో నివాసం ఉంటున్న ప్రజలు ఈరోజు అక్కడ తోలుతున్న కంపోస్టులో ఉన్న వేస్ట్ ప్లాస్టిక్ పౌడర్ ను ఆపాలని కోరుతూ ఈరోజు ఆర్డీవో ని కలసి అర్జీనివ్వడం జరిగింది. ప్రజలు మాట్లాడుతూ సుమారు పది రోజుల నుండి రాత్రింబవళ్లు లారీలతో వేస్ట్ ప్లాస్టిక్ పౌడర్ ను ఇళ్ల చుట్టూ తోలుతున్నారని ఇది చాలా ఇబ్బందికరమైనదని, వాసన వస్తున్నదని ఇనుప సీలలు, గాజు పెంకులు ఇతర ప్రమాదకైనవైన వస్తువులు ఉంటున్నాయని ఇంటిలో నుండి కాలు బయటపెట్టే పరిస్థితి లేదని బట్టలు

2లో

పంచాయతీకి కుర్చీలు అందజేత

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని పోలినేని పాలెం గ్రామ పంచాయతీ కి సంబంధించి గ్రామనివాసి మామిళ్ళపల్లి పెద్ద వెంకయ్య కుమారుడు మాల్యాద్రి వారు 5000రూపాయలు విలువ కలిగిన 11 కుర్చీలను గ్రామ పంచాయతీ కార్యాలయం సోమవారం (13-అక్టోబర్- 2025) అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి మరియు సచివాలయం సిబ్బంది అభినందలు తెలియజేశారు.

వేస్టు బయోమెట్రిక్ ప్లాస్టిక్ పౌడర్‌ను ఆపాలి

(మొదటి పేజి తరువాయి) కూడా వీలులేదని కాలు పెడితే ప్రమాదంగా ఉన్నదని ఇలాంటి వేస్ట్ ను తొలి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం అధికారులకు ఎంతవరకు న్యాయమని తోలవద్దని చెబుతున్న వినకుండా తొలోతు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది ఎక్కడ న్యాయమని ఇలాంటి వేస్ట్ పౌడర్ ను తోలడం ఎక్కడైనా ఉన్నదా అని ఇప్పటికైనా అధికారులు దీనిని ఆపాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి మద్దతు తెలియజేసి మాట్లాడుతూ నెలకొని ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతుంటే ప్రజలు ఇబ్బంది పెట్టే విధంగా ఇలాంటి వేస్ట్ ప్లాస్టిక్ పౌడర్ ను తోలడం ఇది మంచి పద్ధతి కాదని టిడ్కో ఇళ్ల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని డ్రైనేజీ సక్రమంగా ఏర్పాటు చేయాలని ఖాళీగా ఉన్న వందలాది ఇల్లు లబ్ధిదారులకు ఇవ్వాలని వీధిలైట్లు ఇంకా మరికొన్ని సమస్యలు పరిష్కరించకుండా సంబంధిత అధికారులు కాలయాపన చేస్తున్నారని అక్కడ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలతో ఆందోళన చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి మధుసూదనరావు వై కృష్ణమోహన్ ఎస్ కే ఖాదర్ భాషా, శ్యామల విమల కుమారి రమాదేవి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-కావలి: 1207 జీవో ప్రకారం 920 మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ రాష్ట్ర లోక్సత్తా సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు హెల్త్ అసిస్టెంట్లుగా 22 ఏళ్లుగా పని చేస్తున్న వారిని మరల విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్ ను అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో కలసి విజ్ఞాపన పత్రం అందించడం జరిగినది ఈ కేసు సుప్రీంకోర్టులో ఫైనల్ ఇయర్ జరుగుతుంది . రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి చేర్చుకోవాలని కోరినారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇదే ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించారని అలాగే మన రాష్ట్రంలో 920 మంది ఉద్యోగులు ఉన్నారని మన నెల్లూరు జిల్లాలో 54 మంది ఉన్నారని అలాంటి వారి పట్ల మానవీయ కోణం నుంచి పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫడవిటు వెంటనే దాఖలు చేస్తే త్వరగా మాకు ఉద్యోగాలు వస్తాయని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో కావలి అభ్యుదయ రైతు జెట్టి భాస్కర్ రెడ్డి అలాగే రాష్ట్ర హెల్త్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు

ప్రధాన న్యాయమూర్తిని అవమానించడం దారుణం

విశాలాంధ్ర-కావలి: దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి కావలి, భారత ప్రధాన న్యాయమూర్తిపై బూటు విసిరి అవమానించడం దారుణం అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా దళితులు నిరసన తెలియచేసి ఆర్‌డిఓకి వినతిపత్రం అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఆర్ గవాయి ఈనెల 6వ తేదీన సుప్రీం కోర్టున విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తిపై రాకేష్ అనే న్యాయవాది తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తిపై బూటుతో దాడి చేయడం అమానుషమైన చర్య అని పేర్కొన్నారు. భారతదేశ 145కోట్ల మంది ప్రజలను, న్యాయవ్యవస్థను అవమానించడమే ఆయనపై కఠినమైన చర్య తీసుకొని న్యాయవ్యవస్థతో ముడిపెట్టకుండా సాగతీత కార్యక్రమాలు చేయకుండా భారత న్యాయమూర్తులకు కూడా రక్షణ లేదని ప్రజలు భావించాల్సి ఉందన్నారు. దళితుడైన ఎస్ఆర్ గవాయిపై దాడిని అందరు ఖండిరచాలని తెలిపారు జూన్‌లో ముంబాయిలో ఒక పద్ధతి ప్రకారం ప్రోటోకాల్ పాటించకుండా ప్రధాన న్యాయమూర్తికి ఎస్‌పి రాకపోవడం, కలెక్టర్ కూడా రాకపోవడం ఎవరు కూడా ఆయన వెంట లేక పోవడం కూడా తన స్వంత రాష్ట్రంలో అవమానించారని తెలిపారు. దళిత అధికారులను నరేంద్రమోడీ ప్రభుత్వం అవమానిస్తుఉందన్నారు. ఇది 40కోట్లమంది దళితులను అవమానించడమే కాబట్టి దాడి చేసిన రాకేష్ శర్మను తక్షణమే అరెస్టు చేసి తీహార్ జైలులో పెట్టాలని తెలిపారు. జరుగుమల్లి విజయరత్నం, నెల్లూరు కొండమ్మ, వాసు, లక్ష్మి నర్సు ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

రేపు గో బ్యాక్ నరేంద్ర మోడీ కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సిపిఐ ఆఫీసులో సోమవారం వామపక్ష విద్యార్థి యువజన సంఘాలవిలేకరులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నెల్లూరుజిల్లా కార్యదర్శి షేక్ మున్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్,ఏఐఎస్బి వివిఎస్ చైతన్య, పిడిఎస్యూ షేక్ షారుక్,డివైఎఫ్ఐ రమణ మాట్లాడుతు ఈనెల16వ తేదీన కర్నూలు జిల్లాకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్న విషయం తెలిసినదే. రాష్ట్ర విభజన నేపథ్యంలో ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు కాలేదు అదేవిధంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఏడాదికిరెండుకోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాలనివివిధ అంశాలతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన డబల్ ఇంజన్ సర్కార్ అనే సోషల్ మీడియాలో డబ్బు కొట్టు తిరుగుతున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు కర్నూల్ లో శంకుస్థాపనానికి ఏ విధంగా నరేంద్ర మోడీ వస్తున్నారు మాకైతే అర్థం కావటం లేదు ఇచ్చిన హామీలను ఆముదం అమలు చేసి నరేంద్ర మోడీ ఏపీ ప్రజలకు ఏం చేశారో ఒకసారి ఆత్మవిమర్శచేసుకోవాల్సిందిగా ప్రజలను ప్రజలను మోసపూరిత వాగ్దానాలు చేసి ఈరోజు నరేంద్ర మోడీ కర్నూల్ కి విచ్చేస్తా ఉంటే కూటమి ప్రభుత్వంనాయకులు స్వాగతం పలకడానికి సిగ్గుండాలి అని వారు ఆగ్రహం వక్తం చేశారు.అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దేశ భవిష్యత్తు నరేంద్ర మోడీతోనే అని వాగ్దానాలు చేశారు 26 ఎంపీలు గాని మనకు ఉంటే రాజీనామాలు చేసి ప్రత్యేక హోదా సాధిస్తామని చెప్పి పవన్ కళ్యాణ్ ఈరోజు వాగ్దానాలు ఎటుపోయాయో మాకు అర్థం కావటంలేదు అని తెలిపారు. ఇప్పుడు నరేంద్ర మోడీ వచ్చేటప్పుడు మాత్రం ఈయన వచ్చి మీ పాచిపోయిన లడ్డు అన్ని మేము తింటాం మీరు ఏపీ ప్రజలకు ఏ విధంగా నాశనం చేసినా మేము అండగా నిలబడతాం అని చెప్పినట్టు ఈరోజు వీళ్ళకి స్వాగతం పలకడానికి జనసేన టిడిపి నాయకులుస్వాగతంపలకడానికి రెడీ అవుతున్నారు. అయితే మీరు ఏపీ ప్రజలకి సమాధానం చెప్పుకునే రోజులు ముందే ఉన్నాయని ఈనెల 15వ తేదీన గో బ్యాక్ నరేంద్ర మోడీ వినాదంతో వామపక్ష ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన నాయకులు ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు షేక్ గౌస్ బాషా, మీరామొద్దీన్,షేక్ నాగూర్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విమర్శలు

నగర టిడిపి మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు కల్తీ మద్యం వ్యవహారాన్ని తెరపైకి తెస్తున్నారంటూ, అసలు కల్తీ మద్యం వ్యవహారం తెరపైకి వచ్చింది గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే కాదా అంటూ నెల్లూరు నగర టిడిపి మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి ధ్వజమెత్తారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో సోమవారం ఆమెమీడియా సమావేశం ఏర్పాటు చేసి వైసీపీ నేత, మాజీమంత్రి రోజాపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మాట మీద నిలకడ లేకపోవడం వల్లే రోజాను 'తైతక్కల రోజా' అని పిలవాల్సి వస్తోందంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొలకలచెరువులో ఇటీవల వెలుగుచూసిన కల్తీ మద్యం వ్యవహారానికి గత వైసీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. "పీనుగ పోయినా... ఆ పీనుగ చేసిన పాపం ఇంకా అక్కడ అక్కడ కన్పిస్తూనే ఉంది తైతక్కల రోజా అంటూ వ్యంగ్యాస్త్రాలు చేశారు. మీ హయాంలో నాసిరకం మద్యంతో ప్రజల రక్తాన్ని స్ట్రా వేసి మరీ పీల్చేశారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలంటే వ్యాఖ్యానించారు. మీ పాపాల్ని తుడిచే ప్రయత్నంలోనే మొలకల చెరువులో కల్తీ సారా వ్యవహారం వెలుగులోకి వచ్చిందనే విషయం తెలుసుకోవాలన్నారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక వైసీపీ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని మండి పడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఈ కల్తీ సారా పాపం పురుడు పోసుకుందన్నారు. దాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయట పెట్టిందన్నారు. మొలకల చెరువు కల్తీ సారా అంశాన్ని బయట పెట్టింది కూటమి ప్రభుత్వం కాదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వంలోని ఎక్సైజ్ అధికారులు, మేము ప్రక్షాళన చేస్తుంటే... ఆ పాపాన్ని ప్రభుత్వంపై నెడతున్నారంటూ ధ్వజమెత్తారు. గొడ్డలి పోటు నుంచి గులక రాయి వరకు మీ డ్రామాలు చూశామన్నారు.. తప్పు మీరు చేయడం.. నెపాన్ని మా మీద నెట్టడం మీకు అలవాటేగా అని తెలిపారు.. వైసీపీ ప్రభుత్వంలో నువ్వు ఎన్ని చేసావో ప్రజలందరికీ తెలుసు అన్నారు.. టిడిపి జోలికి వస్తే మీ అంతు చూస్తామని... టిడిపి ప్రభుత్వం గాని, మమ్మల్ని గాని గోహాట్ అంటే నీ నాలుక మీద వాత పెడతాం అన్నారు.. మీ వైసీపీ ప్రభుత్వంపై రాజశేఖర్ రెడ్డి ఆత్మఘోషిస్తుందని తెలిపారు.. సిగ్గు లేకుండా ఆరోపణ చేయడం సరికాదు అన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి ,శ్రీలక్ష్మి, మంజుల, తులసి, అనుష, లత, సునీత,ప్రవీణ పాల్గొన్నారు

రెండు రోజులు శిక్షణ తరగతులు: ఎంపీడీవో

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు ఓ ఎస్ ఆర్ పై 14,15, తేదీల్లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు. ఈ శిక్షణ తరగతులకు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తప్పక హాజరు కావాలని ఎంపీడీవో,ఎ. శైలజ సోమవారం తెలిపారు.

మూడు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను

అంగన్వాడీ సెంటర్లో పేరు నమోదు చేయాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మూడు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడీ సెంటర్లో నమోదు చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు.కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెంటు సెక్టార్ లోని కాకర్ల పాలెం గ్రామంలో సిడిపిఓ సూచనల మేరకు సూపర్వైజర్ కే సునీత పౌష్టికాహార మాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు థీమ్ సున్నా నుండి మూడు సంవత్సరములకు నవ చేతన అనే నూతన కార్యక్రమం పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో మూడు నుండి ఆరు సంవత్సరముల పిల్లల కొరకు ఆదర్శిలా పి పి వన్ పిపి2 సిలబస్ ప్రదం వాళ్లు అన్ని అంగన్వాడీ సెంటర్లు ఒకే విధమైన సిలబస్ ఫాలో అయ్యే విధంగా ఇవ్వడం జరుగుతుంది . ఈ సందర్భంగా పిల్లలకు ఈసీసీఈ ఆటపాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుంది.మూడు సంవత్సరముల నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడీ సెంటర్లో నమోదు చేయాలని అవగాహన కల్పించడం జరిగింది అంగన్వాడి సెంటర్లో లబ్ధిదారులందరూ గవర్నమెంట్ వారు అందించిన పౌష్టికాహారాన్ని అందరూ వినియోగించుకోవాలని అంగన్వాడీ సర్వీసెస్ ని అందరూ వినియోగించుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమనకు సూపర్వైజర్ సునీత అంగన్వాడి వర్కర్స్ అరుణ జ్యోతి రాజ్యలక్ష్మి గ్రామస్తులు పాల్గొనడం జరిగినది

అక్రమంగా బాణాసంచా విక్రయిస్తే చర్యలు: ఎస్సై

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా టపాకాయలు విక్రయిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని వలేటివారిపాలెం ఎస్ ఐ. మరిడి నాయుడు హెచ్చరించారు. సోమవారం విశాలాంధ్ర విలేకరితో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో వలేటివారిపాలెం మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇంటి వద్ద, షాపుల్లో గాని క్రాకర్స్ నిల్వ ఉంచినా లేదా విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చే సమయంలో పిల్లలపట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మరిడి నాయుడు మండల ప్రజలకు ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

నకిలీ మద్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి:వైసిపి

విశాలాంధ్ర-కందుకూరు : జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైంజ్ అధికారికి నకిలీ మద్యాన్ని అరికట్టాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల బట్టబయలైన నకిలీ మద్యం తయారీ, సరఫరా చూస్తే చాలా ఆందోళన కలుగుతుంది. నకిలీ మద్యం దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షులు తుళ్లూరి ఆదిలక్ష్మి,అంగన్వాడి నియోజకవర్గ అధ్యక్షురాలు దేవరకొండ ఆదిలక్ష్మి, కందుకూరు టౌన్ మహిళ అధ్యక్షురాలు వసంత లక్ష్మీ,తన్నీరు ధరణి , జంపని అనురాధ, లక్ష్మి, ఆదామ్ బీబి,మల్లికా,సుందరమ్మ, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూతు కమిటీ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, ,జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బిల్లా రమణయ్య, రాష్ట్ర కల్చరల్ వింగ్ అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, గుడ్లూరు ఎంపీపీ పులి రమేష్, కందుకూరు నియోజక వర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యారమాల నాగభూషణం, కందుకూరు పట్టణ ఉపా ధ్యక్షులు తల్లపనేని గోపి, పట్టణ ఉపాధ్యక్షులు యడ్ల మాధవరెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర, జిల్లా బీసీ సెల్ కార్యనిర్వహణ సభ్యులు చింతలపూడి సురేష్ బాబు, కందుకూరు నియోజకవర్గం డాక్టర్ విభాగం అధ్యక్షులు చింతలపూడి సుధాకర్ ,జిల్లా బీసీ సెల్ కార్యనిర్వహణ సభ్యులు నగల్ల నారయ్య,షేక్ రహీం, జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు,రావూరి శ్రీను,కానాల శివప్రసాద్, సుందర్ రావు, వికలాంగుల జిల్లా కార్యదర్శి మల్లె బోయిన శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణదారులతో సమావేశం

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు వ్యవసాయ కార్యాల యంలో మండలంలోని ఎరువుల దుకాణ దారులతో యూరియా పంపి ణీపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడి శివ నాయక్ మాట్లాడుతూ ఎకరాకి మూడు బస్తాలు పంపిణీ చేయాలని సూచిం చారు. అదేవిధంగా అదనంగా యూరియా కావాలి అనుకున్న రైతుల నేనో యూరియాను తీసుకోవాలని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి ఎరువుల దుకాణం దారుడు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, మండల వ్యాప్తంగా ఎరువుల దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

తాహసిల్ధార్‌కు వినతి

విశాలాంధ్ర-రాపూరు : సోమవారం .ప్రజాసమస్యల పరిష్కార వేదికలో తాహసిల్ధార్ కు రాపూరు పట్టణా నికి చెందిన సయ్యద్ జబ్బార్ తన తండ్రి సయ్యద్ గౌస్ సాహెబ్ (లెట్) పెరు మీద రాపూరు లోని లక్ష్మీ పురంలో సర్వే నెంబర్ 827-1 లో 40 సెంట్లు భూమి పట్టా వున్నదని 1 బి అడంగల్ ,ఖాతా నెంబర్,ఈ సి కూడా మా తండ్రి పెరుతోవున్నాయని 10 రోజులు క్రితం ఆ భూమికి సంబంధించి 1 బి అడంగల్ ఖాతా నెంబర్ రాపూరు పట్టణానికి చెంది న పఠాన్ యగ్బాల్ టీచర్ తండ్రి బాషా ఖాన్ (లెట్) పేరు మీద మా రిందని,మా మా భూమికి సంబం ధించిన అడంగల్ ఖాతా నెంబర్ ఎందుకు మార్చబడిందని.మీరు విచారించి మాకు సంబంధించిన భూమి పత్రాలు మా తండ్రి పెరుతో వున్న అడంగల్ ఖాతా నెంబర్ లు 10 రోజులు క్రితం మారడం పై విచా రించి మాకు న్యాయం చెయాలని తాహసిల్ధార్ కు వినతి పత్రం సమ ర్పించానని జబ్బార్ తెలిపారు.

సర్వేపల్లి రిజర్వాయర్ ను కాపాడుకుందాం

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి రిజర్వాయర్ నెల్లూరు జిల్లాలో రెండవ అతిపెద్ద రిజర్వాయర్ అని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం వెంకటాచలం మండలం తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రిజర్వాయర్ జిల్లాలో రెండవ అతిపెద్ద రిజర్వాయర్ అని తెలిపారు. అటువంటి రిజర్వాయర్ వేల ఎకరాలకు సాగునీరు మూడు మండలాలకి తాగునీరు అందిస్తూ వందల మంది మత్స్య సంపదతో జీవనాన్ని గడిపే కుటుంబాలు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని నేడు కూటమిలో భాగంగా ఆక్రమణకు గురవుతున్నటువంటి మన రిజర్వాయర్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో సర్వేపల్లి రిజర్వాయర్ గొలగమూడి, కంటేపల్లి, తిక్కవరపాడు ఈ పరిసర ప్రాంతాల వారు ఆక్రమించుకొని గ్రావెల్ అమ్ముకోవడం తోపాటు కొని ఎకరాలు ఆక్రమించుకొవడం వల్ల చెరువు కనుమరుగైపోయేటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇలా చెరువులను ఆక్రమించడం వలన రాబోయే రోజుల్లో తాగునీరు ,సాగునీరు కరువై ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. దీంతోపాటు మనం చెరువులు ఆక్రమణకు కారణంగా పైనుంచి వచ్చిన వరదల వల్ల గ్రామాలే కొట్టుకుపోయినటువంటి పరిస్థితి మనం చూడడం జరిగిందన్న రు.సర్వేపల్లి రిజర్వాయర్‌తో పాటు సర్వేపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి అనేక చిన్నచిన్న చెరువుల అన్నిటిని కూడా మనం సర్వే చేయించి వాటి సరిహద్దుల్ని వెలికి తీసి చెరువులని కాపాడాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పినిశెట్టి మల్లికార్జున్, చల్లా చెంచయ్య, మైలారి విష్ణు, పెడకాల వెంకటేశ్వర్లు దాసరి వినోద్ పుట్ట వెంకటేష్ దీపక్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర:- మనుబోలు: మనుబోలు మండలంలోని మడమ నూరు(బిసి) కాలనీ అంగన్వాడి కేంద్రంలో మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో 8వ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు మండలములోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఎనిమిదవ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు ,6 నుండి 3 సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే అదనపు పోస్టికాహారం లబ్ధిదారులు తప్పకుండా క్వాంటిటీ ప్రకారం తీసుకోవాలని, లబ్ధిదారులు మాత్రమే తినాలన్నారు. అలాగే ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు క్రమం తప్పకుండా తీసుకోవాలని వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం తీసుకోవాలని వివరించారు. బాలామృతం, బాల సంజీవిని, కిడ్స్, గుడ్లు, పాలు క్రమం తప్పకుండా తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు: ఉమా, జ్యోతి ,రాజేశ్వరి, కాంతమ్మ ,మస్తానమ్మ, ఏఎన్ఎం ఉమామహేశ్వరి, ఏఎన్ఎం మస్తానమ్మ, ఎం ఎల్ హెచ్ పి సుప్రజా, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

విశాలాంధ్ర - దగదర్తి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కావలి పట్టణం వైకుంఠపురం కి చెంధిన పాలవల్లిపద్మనాభరెడ్డి (58) నేత్రాలను మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో , జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, కావలి రెడ్ క్రాస్ సభ్యులు గోసల గోపాల్ రెడ్డి ప్రేరణతో భార్య పాలవల్లి మాధవి మరియు కుమార్తెలు లిఖిత, తనుజ అంగీకారంతో పద్మనాభ రెడ్డి గారి నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేసారు. పద్మనాభరెడ్డి కార్నియాలను ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ సేకరించారు. నేత్రదాత కుటుంబసభ్యులకు కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి కృతజ్ఞతలు తెలిపారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 150వ రక్తదానమని రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి తెలిపారు.

నేటినుండి శిక్షణా కార్యక్రమాలు:ఎంపిడివో

విశాలాంధ్ర-కావలి: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సాస్' కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్నట్లు కావలి ఎంపీడీవో చేవూరి శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచులు, ఉప సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులు, పొదుపు గ్రూపు సభ్యులు, గ్రీన్ అంబాసిడర్లకు (హరిత రాయబారులకు) శిక్షణ ఇస్తున్నారు.దీనిలో భాగంగా, కావలిలో అక్టోబరు 14, 15 తేదీల్లో శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. ం ఈ శిక్షణ ద్వారా గ్రామస్థాయిలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన పెంచడమే ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో తెలిపారు.

జీఎస్టీపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ఆత్మకూరు : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ నిబంధనలపై మరియు తగ్గిన ధరలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు.ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ స్కూటర్ ర్యాలీలో ఆత్మకూరు పట్టణంలోని పలు వాహన షోరూమ్ ల వాహన మెకానికులు మరియు పట్టణ ప్రజలు పాల్గొనగా పట్టణ ఆర్టీసీ డిపో నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు తిరిగి ఆర్టిసి బస్టాండ్ వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

విద్యతోనే సమాజాభివృద్ధి: సూపర్వైజర్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. విద్యాతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అంగ న్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం టు సెక్టార్ లో చుండిలోని చుండి ఆదర్శపాఠశాల నందు అక్టోబర్ 11న జరిగిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సిడిపిఓ సూచనల మేరకు సూపర్వైజర్ సునీత అధ్యక్షతన 11 నుండి 18 సంవత్సరముల లోపు బాలికలకు విద్య పోషణ చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ రక్షణ బలవంతపు బాల్య వివాహాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ప్రిన్సిపాల్ వేంకటేశ్వర్ మాట్లాడుతూ స్త్రీ విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, బాలికల రక్షణ ను మన అందరి బాధ్యతగా బావించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేంకటేశ్వర్ సూపర్వైజర్ సునీత అంగన్వాడి వర్కర్స్ జ్యోతి రాజ్యలక్ష్మి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు పురుగు మందుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర -ముత్తుకూరు ముత్తుకూరు మండలంలోని ఎరువులు, పు రుగు మందులు, విత్తనాల దుకాణాలను,సొసైటీ లను నెల్లూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి సోమవారం తనిఖీ చేశారు.మండల వ్యవసాయాదికారిణి జ్యోత్స్న రాణి గారితో కలిసి తనికెళ్ల నిర్వహించారు. ఎరువులు, విత్తనాల నిల్వ%శ్రీబ% ఏ మేరకు ఉన్నాయి. ఉన్న విత్తనాలు క్వాలిటీ కలిగి ఉన్నాయా లేదా, అదే విదంగా ఎరువులు,పురుగుమందులను పరిశీలించారు. అలాగే విత్త నాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ధరల పట్టికలో ఎప్పటి కప్పుడు ధరలను అప్డేట్ చేసి దుకాణంలో ప్రదర్శించాలని డీలర్లకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి దేవరాజ్ పాల్గొన్నారు.

బ్రాహ్మణక్రాక మేజర్ బిట్ వన్‌లో పూడికతీత పనులకు శ్రీకారం

సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి: కావలి కాలువ పరిధిలోని బ్రాహ్మణక్రాక మేజర్ బిట్ వన్ మేజర్ లో పూడికతీత పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. సోమశిల ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, డి ఈ శరత్ లు కొబ్బరికాయలు కొట్టి జెసిబి తో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం లోనే బ్రాహ్మణక్రాక మేజర్ కు అభివృద్ధి పనులు జరిగాయని, గత ప్రభుత్వంలో మేజర్ కాలువ పూడికతో నిండి పలుచోట్ల గండ్లు పడ్డాయని, ప్రభుత్వం ఒక్క పైసా కూడా నిధులు విడుదల చేయలేదని దాంతో రైతన్నలే స్వచ్ఛందంగా తాత్కాలిక మరమ్మతులు చేసుకుని కష్టాలను ఎదుర్కొని పంటలు పండించుకున్నారన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి ల సహకారంతో బ్రాహ్మణక్రాక మేజర్‌కు ఓఎన్ఎమ్ నిధులు మంజూరయ్యాయని, పూడిక తీసి నారుమడులకు సకాలంలో సాగునీరు అందిస్తామని అన్నారు. ఏఈ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా కాలువలలో ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించక సాగునీరు సజావుగా సాగడం లేదని, కాలువల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి నివేదిక అందజేశామని కొన్ని పనులకు నిధులు మంజురయ్యాయన్నారు. నిధులు మంజూరైన కాలువలకు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన తర్వాత మిగిలిన కాలువలను కూడా ఆధునికరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణక్రాక మేజర్ ఉపాధ్యక్షులు గణాధి మాధవ, చిన్న క్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, గౌరవరం మేజర్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,బిట్ 2 అధ్యక్షులు వింత సుబ్బారెడ్డి, గౌరవరం మేజర్ బిట్ వన్ ఉపాధ్యక్షులు కొమరగిరి సుబ్బరాయుడు, బ్రాహ్మణక్రాక మేజర్ బిట్ 3 అధ్యక్షులు పాండురంగారెడ్డి, బ్రాహ్మణక్రాక మేజర్ టి సి మెంబర్లు కుంకు ప్రకాష్ , తమ్మినేని కొండప నాయుడు, జిర్రా కొండారెడ్డి, చెన్నారెడ్డి,జలదంకి పెద్ద చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు గంటా సుబ్బానాయుడు, లేదోటి గంగమ్మ చెరువు అధ్యక్షులు చింతం సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు ఏగూరి రఘు, పులిగుంట మహేంద్ర రెడ్డి, మారు బోయిన నారాయణ, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీకి ఉత్తమ మున్సిపాలిటీగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు లభించడంతో, ఈ అవార్డు అందుకున్న కమిషనర్ గంగా ప్రసాద్‌ను 9 వ వార్డు కౌన్సిలర్ మరియు తెలుగు దేశం పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కొప్పోలు రమాదేవి ఆధ్వర్యంలో పట్టణ కౌన్సిలర్లు, కూటమి నాయకులు మరియు మెప్మా సిబ్బంది కలిసి కేకు కట్ చేసి, శాలువాలతో సన్మానించారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ పూర్తి సహకారం అందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అలాగే,ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డు లభించేందుకు కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ అన్ని శాఖల సిబ్బంది ఎంతో శ్రమించడం వలనే ఆత్మకూరుకు ఈ అవార్డు లభించిందని వారు అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి పట్టణ కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, మహబూబ్ బాషా, కూటమి నేతలైన మాజీ మార్కెటింగ్ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి,పట్టణ బిజెపి అధ్యక్షులు నున్న సంతోష్ కుమార్, టిడిపి నేతలు రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి శైలజా రెడ్డి, మాజీ మార్కెటింగ్ వైస్ చైర్మన్ చంద్రా వెంకటసుబ్బయ్య నాయుడు, దొర్నాదులు సురేష్ బాబు,కొప్పోలు చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

ఎస్యూవీ గా మారిన టాటా పంచ్

విశాలాంధ్ర-నెల్లూరు:టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ 2025 సెప్టెంబర్‌లో దేశీయ అమ్మకాలలో రెండవ స్థానంలో నిలిచింది, దీని విజయానికి బలమైన మరియు విభిన్నమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కారణం. ఈ వృద్ధిలో టాటా పంచ్ ముందంజలో ఉంది. అదే కాలంలో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఐదు కార్లలో ఒకటిగా నిలిచింది. పెట్రోల్, సిఎన్జి మరియు ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభించే పంచ్, తన కాంపాక్ట్ మార్కెట్, నో కాంప్రమైజ్ ఎస్యువి ఫీచర్లు మరియు క్లాస్ లీడింగ్ సౌకర్యాలతో కస్టమర్లకు ఇష్టమైన ఎంపికగా మారింది. దేశవ్యాప్తంగా మొదటిసారి కారు కొనుగోలుదారుల్లో 69 శాతం మంది పంచ్‌ను ప్రాధాన్య ఎంపికగా ఎంచుకున్నారు.ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2025 వరకు ఆంధ్రప్రదేశ్ లో టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ మొత్తం అమ్మకాలలో పంచ్ 25 శాతం వాటాను సాధించి, రాష్ట్రంలోని అత్యంత ప్రియమైన కార్లలో ఒకటిగా నిలిచింది. ప్రత్యేకంగా నెల్లూరు లో, ఈ ఎస్ యు వి అమ్మకాల్లో 2 రెట్లు గణనీయమైన వృద్ధి సాధించింది. దాని బోల్డ్, స్పోర్టీ మరియు యూత్‌ఫుల్ డిజైన్, టెక్-ఫార్వర్డ్ ఫీచర్లు, మరియు సెగ్మెంట్‌లో అత్యుత్తమ భద్రత స్టార్ ఈవీ వెర్షన్ కోసం 5 స్టార్ పంచ్‌కు అద్భుతమైన విలువను అందిస్తాయి, ఇంకా ఇటీవలి జిఎస్టి సంస్కరణల ద్వారా ఈ విలువ మరింత పెరిగింది. నవరాత్రి 2025 సమయంలో, టి యం పి వి యొక్క జాతీయ అమ్మకాలలో పంచ్ 33 శాతం వాటాను కలిగి ఉండడం ద్వారా,దేశంలో అత్యంత విశ్వసనీయ మరియు ప్రాధాన్యమున్న వాహనాల్లో ఒకటిగా తన స్థానాన్ని మరింత స్థిరపరుచుకుంది.

గ్రీవెన్స్‌డేకి 5 అర్జీలు



విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కి 5 అర్జీలు వచ్చినట్లు వాటిలో రెండు ఆక్రమిత భూములకు పట్టాలు, ఇవ్వమని , అడంగల్ కరప్షన్, దారి సమస్య, ఇచ్చినటువంటి డీకేటి పట్టా భూమికి వన్ బి అడంగల్ లో పేరు నమోదు , పాస్ పుస్తకంకొరకు , అర్జీలు వచ్చినట్లు ఇన్చార్జి తాసిల్దార్ డి. వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలో ఎటువంటి రెవెన్యూ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు.

యూరియా పంపిణీపై అవగాహన

విశాలాంధ్ర-పొదలకూరు: పొదలకూరులోని రైతు సేవ కేంద్రం - 3లో సోమవారం రబీ పంట కాలానికి యూరియా పంపిణీపై రైతులకు, అధికారులకు,రైతు సేవ కేంద్రము సిబ్బందికి,ఎరువుల డీల ర్లకు, ప్రతినిధులులకు యూరి యా పంపిణీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శివనాయక్ మాట్లాడుతూ వరి పంటకు రైతులు ప్రభుత్వం సిపారసు చేసిన మోతాదులోనే యూరియా వాడుకోవా లన్నారు.అధికముగా వాడటము వలన క్యాన్సర్ అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున యూరియా ఎకరాకు 3 బస్తాలు మాత్రమే వాడాలన్నారు. అదేవిదంగా పిఎసిఎస్ చైర్మన్ తలచీరు. మస్తాన్ బాబు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో తగినంత యూరియా అందుబాటులో ఉన్నదన్నారు.సొసైటీ రైతు సేవ కేంద్రములలో మరియు ప్రైవేట్ డీలర్ ల వద్ద మన మండలమునకు అవసరం ఐన యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా అపోహలు నమ్మి కంగారు పడకుండా వ్యవసాయ సిబ్బంది నుండి యూరియా కార్డులు తీసుకొని వరి పంట సాగుచేసే విస్తీర్ణంకు ఎకరాకు 3 బస్తాలు విడతల వారిగా పంపిణీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లో ఉద్యాన వన అధికారి ఆనంద్, కోడూరు. భాస్కర్ రెడ్డి,మల్లికార్జున నాయుడు ,పెంచల య్య,శ్రీనివాసులు రెడ్డి ,ఎరువుల దుకాణం యజమానులు,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ మద్యం పై చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నీలగిరి సంఘం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట విచ్చలవిడిగా తయారు చేస్తున్న నకిలీ మద్యాన్ని అరికట్టాలని కోరుతూ వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో.. వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి.ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నకిలీ మధ్యాన్ని తక్షణమే అరికట్టాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు.ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎక్సైజ్ అధికారిని కలిసి నకిలీ మద్యం సూత్రధారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రూరల్ పోలీసుల హెచ్చరిక

విశాలాంధ్ర-కావలి: మండలంలోని బాణాసంచా వ్యాపారస్తులు బాణాసంచా విక్రయాలు, నిల్వలు మరియు తయారీకి సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల ప్రకారం కావలి రూరల్ మండలంలోని వ్యాపారస్తులు పోలీస్ ,రెవిన్యూ, అగ్నిమాపక శాఖల అనుమతులు పొందిన తర్వాతే బాణాసంచా విక్రయాలు కొనసాగి చాలన్నారు. రూరల్,మండల పరిధిలో ఎక్కడైనా బాణాసంచా విక్రయాలు అక్రమంగా చేసిన లేదా తయారుచేసిన లేదా నిల్వచేసిన వారిని గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీసులకు గాని లేదా 112 కు గాని సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకోబడును. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును కావలి రూరల్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

చెరువు ఆక్రమణ చేశారు

విశాలాంధ్ర-ముత్తుకూరు: దళితులు కర్మకృతువులు చేసుకునే దొ రియల్ ఎస్టేట్ దారులు ఆక్రమించి ప్లాట్లు వేసేసుకున్నారని, అందుకు అప్పటి అధికారులు కూడా సహకరించారని సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గం కార్యదర్శి తుంగ ఏడుకొండలు సోమవారం తాసిల్దార్ స్పప్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు కర్మకృతులు చేసుకునేందుకు పూర్వీకుల నుండి ఏర్పాటు చేసుకున్న దొ రువును కొందరు స్థానిక వైసీపీ నాయకులు, అధికారులతో కుమ్మక్కై రియల్ ఎస్టేట్‌లో ఆక్రమించుకొని ప్లాట్లు కూడా వేసేసుకున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దళితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ ముజీబ్ భాష, నాయకులు వెంకట రమణయ్య, సూర్యనారాయణ, జాన్ మార్క్ తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం సర్వే పనులు ప్రారంభం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రభుత్వ కార్యాలయాల వెనుక ఉన్న ప్రభుత్వం భూమిని మినీ స్టేడియం కొరకు ఇటీవల సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కేటాయించడం జరిగింది. ఈ స్టేడియం అభివృద్ధికి కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం ముందుకు రావడంతో పోర్ట్ సిఎస్ఆర్ ప్రతినిధి రాజీవ్ రంజన్ సహకారంతో టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో గ్రౌండ్ సర్వేపల్లి అని ప్రారంభించారు. ఈ సందర్భంగా నేల మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని గతంలో టిడిపి ప్రభుత్వంలో భూములు కేటాయించడం జరిగిందన్నారు. అయితే అప్పట్లో వైసీపీ నేతలు పెండింగ్ పెట్టడంతో పనులు నిలిపివేయాల్సి వచ్చింది అన్నారు. తిరిగి తమ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి స్థానిక యువత తీసుకొని రావడంతో ఆయన స్టేడియం నిర్మాణానికి అంగీకరించారు అని తెలిపారు. ఈ స్టేడియం అభివృద్ధికి అవసరమైన నిధులను కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం సిఎస్ఆర్ నిధులతో చేయడం జరుగుతుందన్నారు. అలాగే ముత్తుకూరు పంచాయతీనీ కోర్టు యాజమాన్యం దత్తత తీసుకోవడంతో ఈ సర్వే పనులను ప్రారంభించామన్నారు. అలాగే ముత్తుకూరు పంచాయతీ పరిధిలోని డ్రెనేజీ కాలువల నిర్మాణానికి కూడా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు ఎంపీడీవో నాగమణితో కూడా పోర్టు ప్రతినిధులు చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముత్తుకూరు పట్టణ అధ్యక్షులు బో లిగర్ల శ్రీను, సర్వేపల్లి నియోజకవర్గం టిడిపి మత్స్యకార విభాగం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర-కావలి: బైకును డీ కొట్టిన కారు ప్రమాదంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పద్మనాభరెడ్డి మృతి చెందారు. పద్మనాభరెడ్డి పార్థివ దేహం పై వైసీపీ జెండా కప్పి వైసీపీ సీనియర్ నాయకులు నివాళు లు అర్పించారు. పద్మనాభరెడ్డి మృతి పార్టీకి వ్యక్తిగతంగా తమకు తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు